క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందిస్తున్న వలంటీర్లు

నగరి: మండలంలోని బీరకుప్పం సచివాలయ పరిధిలోని వలంటీర్లు మోహన్, వెంకటేశు, ప్రకాష్, బాబు రాజీనామా చేశారు. సోమవారం వారు మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రవికుమార్ రెడ్డికి తమ రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ నేతల అనుచిత వ్యాఖ్యలకు మనస్తాపం చెందామన్నారు. మనస్ఫూర్తిగా సేవచేస్తుంటే అసత్య ఆరోపణలు చేయడం దారుణమన్నారు.

జాతర సందడి



గెరిగె ఊరేగింపు

పుత్తూరు: మున్సిపాలిటీలోని 3వ వార్డు రజక, సత్యనారాయణ కాలనీలో గంగ జాతరలో భాగంగా తొలిరోజు సోమవారం గెరిగె ఊరేగింపు జరిగింది. మంగళవారం చాటుబండి ఊరేగింపు నిర్వహించనున్నారు. బుధవారం వేకువ జామున గంగమ్మను ప్రతిష్టించి జాతర నిర్వహిస్తారు. అమ్మవారికి కుంభం వేసి మొక్కులు తీర్చుకుంటారు. అదేరోజు రాత్రి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్లు

పుత్తూరు: మే నెల పింఛన్లను 1వ తేదీనే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే లబ్ధిదారుల ఆధార్‌తో బ్యాంకు ఖాతా అనుసంధానం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. విభిన్న దివ్యాంగ లబ్ధిదారులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారు, సైనిక సంక్షేమ పింఛన్లు పొందుతున్న యుద్ధవీరుల వృద్ధ వితంతువులకు మాత్రం గత నెలలో ఇచ్చిన విధంగా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తారని వెల్లడించారు. కావున పింఛనుదారులు సచివాలయాల వద్దకు తిరగవద్దని, అనవసరంగా ఆందోళన పడవద్దని ఆయన కోరారు.

నగరిలో..

నగరి : మే నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో, సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ పంపిణీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్, ఎంపీడీఓ రవికుమార్ రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఆధార్‌తో లింక్ అయిన పింఛనుదారుల బ్యాంక్ ఖాతాలకు పింఛను సొమ్ము జమ చేస్తామన్నారు. లింక్ కాని వారికి మే నెల 5వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి అందిస్తారని తెలిపారు.

వైభవంగా వసంతోత్సవాలు ప్రారంభం



పురవీధుల్లో దర్శనమిస్తున్న రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలుడు

కార్వేటినగరం: రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో సోమ వారం వసంతోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల, పంచాగశ్రవణం వంటి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల నడుమ ఉత్సవమూర్తులకు వేద పండితులు వేదమంత్రాలు పఠిస్తూ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ సమర్పణ చేపట్టారు. అనంతరం అలంకార మండపానికి స్వామి వార్లను వేంచేపు చేసి పట్టువస్త్ర, సుగంధభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై ప్రతిష్టించి గ్రామవీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 8.45 గంటలకు వేద పండితులు స్వామివారికి ఏకాంతసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ వేదపండితులు గోపాలాచారి, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

మీ తోబుట్టువుగా ఆదరించండి

- సీఎం జగనన్న పాలనలోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి
- వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో ఓ పవిత్రగ్రంథం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి



ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి



కృపాలక్ష్మికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు

వెదురుకుప్పం: ''అన్నదమ్ములు లేరన్న బాధ నన్ను కలిచి వేసేది..ఇప్పుడు సీఎం జగనన్న చెల్లెలుగా మీ ముందుకు వచ్చా.. గంగాధరనెల్లూరు నియోజక వర్గంలో ప్రతి అన్నా ప్రతి తమ్ముడు నాపై ఆదరాభిమానాలు చూపిస్తున్నారు.. మీ తోబుట్టువుగా తనను అక్కున చేర్చుకుంటున్నారు..ఈసారి ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించండి'' అని ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి కోరారు. సోమవారం మండలంలోని నల్లవెంగనపల్లె సచివాలయ పరిధిలోని చెంజి, చింతలగుంట, ఎస్సీ కాలనీ, గుంతలచేను, అల్లంవారికండ్రిగ, వేపేరి, కలిమిచేను, తాటిమాకులపల్లె, మిట్టూరు, కేవీఎం అగ్రహారం, బుడ్డారెడ్డిండ్రిగలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నల్లవెంగనపల్లెలో ఓటర్లను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు సీఎం జగనన్న పాలనలోనే ఆర్థిక ప్రగతిని సాధించాయన్నారు. నవరత్నాల ద్వారా ప్రతి కుటుంబాన్ని ఉన్నతంగా తీర్చిద్దిన ఘనత సీఎం జగనన్నతోనే సాధ్యమైందన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చేదోడుగా నిలిచి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచినట్లు తెలిపారు. పేద కుటుంబాల్లోని పిల్లలు విద్యావంతులు కావాలనే ఉద్దేశంతో భవిష్యత్ ప్రణాళికలో భాగంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి జీవితాల్లో సీఎం జగనన్న వెలుగులు తీసుకొచ్చారని చెప్పారు.

మన మేనిఫెస్టో పవిత్ర గ్రంథం

సీఎం జగనన్న ప్రకటించిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో ఓ పవిత్రగ్రంథం అని కృపాలక్ష్మి అన్నారు. నవరత్నాలు ప్లస్ పథకాలతో మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులను మార్చిన ఘనత కూడా సీఎం జగనన్నదే అన్నారు. తాజాగా ప్రకటించిన మేనిఫెస్టో ద్వారా పేదలమోములో చిరునవ్వులు వికసిస్తున్నాయని చెప్పారు. నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం సీఎం జగనన్న అని, ఈసారి ప్రజలంతా మంచిగా ఆలోచించి సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా నల్లవెంగనపల్లెకు విచ్చేసిన కృపాలక్ష్మికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు క్రేన్ ద్వారా గజమాల వేసి సత్కరించారు. మహిళలు సైతం గుమ్మడి కాయలతో దిష్టి తీసి మంగళ హారతులతో నీరాజనం పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, జెడ్పీటీసీ సుకుమార్, రాష్ట్ర కార్యదర్శి ధనుంజయరెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, మాజీ ఎంపీపీలు అరుణ, పురుషోత్తం, ఎంపీటీసీలు చిన్నబ్బ, తోకల మురళీరెడ్డి, భాస్కర్, గుణశేఖర్, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్‌లు బి.పుష్ప, గోవిందయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యులు రోశిరెడ్డి, మునిరత్నం రెడ్డి, నాయకులు సర్పంచ్‌లు గోవిందన్, పెద్దిరెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నబ్బరెడ్డి, శివాజీ, భీమశంకర్‌రెడ్డి, యువత మండల అధ్యక్షుడు గణపతిరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, పురంధర్‌రెడ్డి, నాగరాజు, రాము, రామ్మూర్తి, గోవిందరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అత్తూరు సురేష్‌రెడ్డి, గపూర్, సచివాలయ కన్వీనర్ జగదీశ్ రెడ్డి, చంద్రారెడ్డి, నరేంద్ర, లోకనాథం, బాలయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో జయం మనదేరా..



మంత్రి రోజాను కలిసిన ఇరుగువాయి గ్రామస్తులు, నాయకులు

నింద్ర: కూటమి పార్టీలు ఎన్ని ఎత్తుగడలు వేసినా ఈ ఎన్నికల్లో విజయం మనదేరా.. అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు ఐక్యతను చాటుకున్నారు. పలు కారణాల చేత కొంతకాలం నుంచి పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటూ వచ్చిన నింద్ర మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం నగరిలోని మంత్రి నివాస కార్యాలయం వద్దకు విచ్చేశారు. అనంతరం మంత్రి రోజాను కలిసి ఐక్యతారాగాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ఒక కుటుంబమని, కుటుంబ పెద్ద జగనన్న అయితే మా బాగోగులు చూసేది రోజమ్మని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఐక్యంగా పోరాడడానికి 'సై' అన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ పార్టీలో ఉన్నవారంతా జగనన్న కుటుంబ సభ్యులమే అన్నారు. సమర్థవంతమైన పాలనను ప్రజలకు అందించామని, ఎన్నికల్లో జయం మనదే అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నింద్ర జెడ్పీటీసీ సభ్యులు మల్లీశ్వరి, పరంధామయాదవ్, లక్ష్మీపతి, రాజేష్, బాబు, చిన్నబ్బ, జాన్, అమర్‌నాథ్, సచిన్, శ్రీరాములయ్య, బోగయ్య, పెద్దబ్బ, వెంకటేశులు, మునస్వామి మందడి, మురళి పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన అత్తూరు దళితవాడకు చెందిన టీడీపీ నాయకులు

నింద్ర: మండలంలోని అత్తూరు దళితవాడకు చెందిన టీడీపీ నేతలు పలువురు సోమవారం నగరిలోని మంత్రి రోజా కార్యాలయంలో కుమారస్వామి రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అత్తూరు దళితవాడకు చెందిన మాజీ ఎంపీటీసీ ఏలుమలై, సచివాలయ కన్వీనర్ మునిరాజ్, బూత్ మెంబర్ బాషా, సీనియర్ నాయకులు కుప్పయ్య, యూత్ లీడర్ నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నాయకులు చక్రపాణి, మునస్వామి, బాబు, సదాశివం, అజిత్, సునీల్, రాజా, సూర్య, రాజీవ్, బౌత్, గిరి, వల్లదసు, సోనియా, దుర్గా, అరుణ్, సాయి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరగా వారికి కుమారస్వామిరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరామని, మంత్రి రోజా నాయకత్వంలో పని చేస్తామని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం



పులికల్లులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దయాసాగరరెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి చెప్పారు. ఆయన ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగరరెడ్డి, పారిశ్రామికవేత్త కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం పెనుమూరు మండలం చింతపెంట, కత్తిరెడ్డిపల్లె పంచాయతీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందే చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే ఆయన ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలకు మంగళం పాడారని చెప్పారు. కూటమి పార్టీలు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవిందరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, మండల యువత అధ్యక్షుడు లోకేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్, సర్పంచ్‌లు దూది వెంకటేశులు, జయచంద్రా రెడ్డి, కోదండ రామిరెడ్డి, సుధాకరరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుబ్రమణ్యం, జిల్లా యువత కార్యదర్శి గిరిధర్ రెడ్డి, పులికల్లు బాలాజి రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, ఈశ్వరరెడ్డి, నరసింహారెడ్డి, దేవరాజులురెడ్డి, జ్యోతీనాథ్, కరుణాకరరెడ్డి, పండరీనాథ్, దాము, మురళి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్



ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న నేతలు

పాలసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్ వచ్చిందని మండల కన్వీనర్ తులసి యాదవ్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్నళగన్ తెలిపారు. సోమవారం నరసింహపురం, టీవీఎన్‌ఆర్, మిద్దినత్తం, కోదండరామాపురం గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందన్నారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఈ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలన్నారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని ఎన్నికల్లో ఘన విజయం సాధించడానికి తమవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా చైర్మన్ పోలయ్య, సర్పంచ్ జీవిత, అయ్యప్ప, వాసురాజు, ఎంపీటీసీ గోవిందరాజ్, భాస్కర్, చిన్నబ్బరాజు, చంద్రశేఖర్‌రాజు, సుబ్రమణ్యరాజు, షణ్ముగరెడ్డి, రవిరెడ్డి, తిరుమళ, పయణి, అరుల్, గోపాల్, లక్ష్మణన్, చిన్నపయ్యన్, మురుగేష్, పాల్గొన్నారు.

రోజాను మరోమారు గెలిపించండి



వడమాలపేట ఎన్నికల ప్రచారంలో రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: నగరి నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి రోజమ్మను మరోమారు గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన వడమాలపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో వందల సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కొనసాగాలంటే రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, అలాగే నగరి నియోజకవర్గంలో మంత్రి రోజా చేసిన అభివృద్ధిని చూసి మరోమారు ఆమెను ఆదరించాలని ఓటర్లను అభ్యర్థించారు. పేదల కోసం పాటు పడే జగనన్న ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని అభివర్ణించారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ నాయకులు చెప్పిన వారికి మాత్రమే పథకాలు మంజూరు చేసేవారని గుర్తు చేశారు. నేటి జగనన్న ప్రభుత్వంలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. గత చంద్రబాబు పాలనలో సంక్షేమం ఊసే లేదని, అభివృద్ధి అటకెక్కిందని అన్నారు. సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగాలన్నా, మరింత అభివృద్ధి జరగాలన్నా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం రెడ్డి, యాదవేంద్రరెడ్డి, సురేష్‌రాజు, లోకేష్, ఉపేంద్ర, కరుణాకర్‌చౌదరి, చంద్రారెడ్డి, నందయ్య, సుధీర్‌రెడ్డి, చంద్రరాజు, శేఖర్, మదన్‌మోహన్‌రెడ్డి, కిరణ్‌కుమార్, మునిశేఖర్, రామిరెడ్డి, మునెమ్మ, మంజుల, కుసుమ, అంజమ్మ, కమల పాల్గొన్నారు.

యువత జోరు.. ప్రచార హోరు



నగరిలో ర్యాలీ నిర్వహిస్తున్న యువత

- నగరి పట్టణ పరిధిలో వైఎస్సార్‌సీపీ యువత ప్రచారం
- ఫ్యాను గుర్తుకే ఓటు వేయాలంటూ నినాదాలు
- నగరిలో గెలుపు జెండా ఎగురవేయాలని పిలుపు

నగరి: పట్టణ పరిధిలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువత నిర్వహించిన బైక్, ఆటోల ర్యాలీ.. ప్రచార హోరు పండుగ వాతావరణాన్ని తలపించింది. స్థానిక యువనాయకులు తులసిరెడ్డి, వెంకటేశ్ ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ సెంటర్ నుంచి మంత్రి నివాస కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీ ఆద్యంతం జై జగన్..జై రోజమ్మ, జై వైఎస్సార్ కాంగ్రెస్ అనే నినాదాలు వినిపించాయి. ఎన్నికల పాటలు, నినాదాలు అంటూ యువత చేపట్టిన ర్యాలీ పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. పార్టీ నాయకులు మాట్లాడుతూ నిజాయితీకి మారుపేరుగా జగనన్న నిలబడ్డారన్నారు. చేయగలిగిన హామీలే ఇస్తానంటూ ఆయన చెప్పిన మాటలు, గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను ధైర్యంగా చూపడం ఆయనకు మాత్రమే దక్కిందన్నారు. ఏ నాయకుడు గత ఎన్నికల మేనిఫెస్టోను చూపి ప్రస్తుత మేనిఫెస్టోను ప్రకటించిన దాఖలాలు చరిత్రలో లేవన్నారు. జగనన్న నేతృత్వంలోని పార్టీలో ఉన్నందుకు తామంతా గర్వపడుతున్నామని తెలిపారు. ఆయన వెంట ఉండి వైఎస్సార్‌సీపీకి విజయకేతనం ఎగుర వేయడానికి, రోజమ్మకు హ్యాట్రిక్ విజయం అందించడానికి మేము సిద్ధం అని చెప్పడానికే ర్యాలీ నిర్వహించామన్నారు.

చంద్రమౌళీశ్వరుని సేవలో పంచశక్తి పీఠాధిపతి



ఆలయంలో అన్నప్రసాదాలు వితరణగా అందిస్తున్న స్వామీజీలు

నగరి: మున్సిపల్ పరిధిలోని కీళపట్టులో వెలసిన త్రిపుర సుందరీ సమేత చంద్రమౌళీశ్వర ఆలయానికి సోమవారం పంచశక్తి స్థాపకులు శక్తియేంద్ర స్వామి, పంచశక్తి పీఠాధిపతి జ్ఞానశక్తి యేంద్ర స్వామి విచ్చేశారు. వారికి ఆలయ నిర్వాహకులు సుబ్రమణ్యం స్వాగతం పలికారు. పూజలనంతరం వారు ఆలయానికి స్వర్ణాకర్షక భైరవ సన్నిధి ఆవరణలో ప్రతిష్టించడానికి శాండిల్‌స్టోన్‌ను అందించారు. భక్తులకు అన్నప్రసాదాలను వితరణగా అందించారు. నేత్రదేవత దేశమ్మను కూడా వారు దర్శించుకున్నారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆర్కే సెల్వమణి

నగరి: ఈ ఎన్నికల్లో ఫ్యాను ప్రభంజనం ఖాయమని మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ పర్యటించి ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు తన సొంత నిధులతో సాయం అంటూ వచ్చేవారిని ఆదుకునే ఏకైక ఎమ్మెల్యే ఆర్కేరోజా అన్నారు. ఇలా ప్రజల కోసమే పని చేసే నాయకులను ప్రజలే గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రాంతంలోని చిరువ్యాపారుల వద్దకు వెళ్లిన ఆయన ప్రభుత్వం మీ కొరకు జగనన్న తోడు రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచిందని వివరించారు. మంత్రి రోజాకు హ్యాట్రిక్ విజయం అందిస్తే నగరి నియోజకవర్గం మరింతగా అభివృద్ధివైపు ప్రయాణిస్తుందన్నారు. అందుకు అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, కౌన్సిలర్లు సాయిసంధ్యారాణి, దయానిధి, మహిళానేతలు శశికళ, అముద, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్, నాయకులు మునికృష్ణారెడ్డి, సురేష్, స్టూడియోబాబు, రాజముత్తు, శశికుమార్, అమానుల్లా, పార్టీ యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే మళ్లీ జగనన్నే రావాలి





కొత్తఇండ్లు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కృపాలక్ష్మి చెల్లెలు ప్రతిభా గాంధీ, ఉపాధిహామీ కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న ప్రతిభా గాంధీ

కార్వేటినగరం: ప్రజలకు సంక్షేమం కొనసాగాలన్నా, గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని, అందుకే ప్రజలు ఈసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి చెల్లెలు ప్రతిభాగాంధీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎంఎం విలాసం, కేశవకుప్పం పంచాయతీల్లో ఎంపీపీ లత, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, సర్పంచ్‌లు పవన్‌కుమార్, జ్యోతి, ఎంపీటీసీ దేశమ్మ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన కృపాలక్ష్మిని, చిత్తూరు ఎంపీగా రెడ్డెప్పను గెలిపించుకోవాలని కోరారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మళ్లీ సీఎంగా జగనన్న కావాలని, లేకపోతే రాష్ట్రం దొంగల చేతుల్లోకి వెళ్తుందని, మూడు పార్టీలు రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసి పంచుకుని దోచుకుంటాన్నాయని తెలిపారు.

అక్క గెలుపు కోసం ..

జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి గెలుపుకోసం ప్రచారం చేపట్టిన ప్రతిభా గాంధీకి ఇంటింటా మంగళహారతులు పట్టి, పూల వర్షం కురిపించి, శాలువలు కప్పి గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో అవ్వతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, నాయకులు మునస్వామిరాజు, కార్తీక్‌రెడ్డి, చందురాజు, చంద్ర, రాజా, మాణిక్యాలరెడ్డి, ఆనంద్, జయచంద్ర, ఆనంద్, ధనుంజయరెడ్డి, పురంధర్, లోకనాథరెడ్డి, చరణ్, శ్రీను, శేషాద్రి, దాము, దొరస్వామి, శివ, మురళి, పెరుమాల్, మురగయ్య, సుబ్రమణ్యం, పళణి, ప్రభాకర్, శేఖర్ పాల్గొన్నారు.

మన లక్ష్యం ఒకటే.. వైఎస్సార్‌సీపీ గెలుపు



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న నాయకులు

శ్రీరంగరాజపురం: పేదల పక్షాన పోరాటం చేస్తూ అన్ని సామాజిక వర్గాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంను చేసుకోవడమే మన అందరి లక్ష్యం అని మండల కన్వీనర్ మణి పిలుపునిచ్చారు. మండలంలోని కటికపల్లి, డీ.కే.మర్రిమల్లి, వి.వి.పురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు మంచి జరిగితేనే మా ప్రభుత్వానికి ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పగలిగిన నాయకుడు సీఎం జగనన్న అని అన్నారు. ఈ ఎన్నికల్లో రాబంధులు, ఎల్లో మీడియా, భూకబ్జాదారులు ఏకమయ్యారని, సంక్షేమ పథకాలు అర్హులకు అందాలంటే కచ్చితంగా ప్రతి వైఎస్సార్‌సీపీ నాయకుడు, కార్యకర్త కంకణం కట్టుకుని వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పని చేయాలని కోరారు. జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని, చిత్తూరు ఎంపీగా రెడ్డెప్పను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మమ్మ, మార్కొండయ్య, ఎంపీటీసీ సభ్యులు ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు రమణప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, నాయకులు ప్రసాద్‌రెడ్డి, మణి, ముత్యాలు, సురేష్, మాధవ, జనార్దన్, దామునాయుడు, డిసెంబరొశెట్టి, ఆదినారాణరెడ్డి, సుబ్రమణ్యం, లోకనాథం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.